GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టీ-మీడియా పత్రిక న్యూస్ వెబ్‌సైట్ కోసం స్కాన్ చేయండి.. స్పాట్ న్యూస్ స్పీడ్‌గా తెలుసుకోండి

శనగపాటి మురళీకృష్ణ, ఇండిపెండెంట్ జర్నలిస్ట్

టీ-మీడియా (డిజిటల్) కుటుంబం

GSTIN:36FDKPS1308P1ZX

టీ-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...

epaper,www.tmedia.net.in

సంపుటి : 7 | సంచిక : 322 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 31.05.2025 | పేజీలు : 3

# రాజకీయ యుద్ధంగా

## సీఎం రేవంత్ వ్యాఖ్యలు



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో :**

ఆపరేషన్ సింధూర్.. ఎందుకీ సీక్రెట్స్ అంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ యుద్ధానికి దారితీశాయి. పాకిస్తాన్‌తో యుద్ధంపై కొన్ని విషయాలను కేంద్రం దాచిపెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. దేశ ప్రజలకు అర్థమయ్యేలా అన్నీ బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యుద్ధం విరమించి ప్రజల ఆత్మగౌరవం తాకట్టుపెట్టారని.. యుద్ధం అంటే పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇవ్వడం కాదని బీజేపీపై విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే ఆయనకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది తెలంగాణ భారతీయ జనతా పార్టీ.సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా మండిపడుతోంది. రఫేల్ జెట్ల గురించి పాకిస్తానే మాట్లాడటం లేదు. కాంగ్రెస్ మాత్రం దురుద్దేశంతో వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్, పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను 23 నిమిషాల్లోనే ధ్వంసం చేసింది. దీనిని పాకిస్తాన్ ప్రధాని, పాక్ సైన్యం ధృవీకరించాయని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. భారతదేశం వీడియో ప్రూఫ్‌తో ప్రపంచవ్యాప్తంగా దాడిని ప్రదర్శించింది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. వాణిజ్యాన్ని నిలిపివేసింది. పాకిస్తాన్‌ను దౌత్యపరంగా మూలన పెట్టింది. దేశం ఐక్యంగా నిలబడి ఉండగా, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అబద్ధాలను వ్యాప్తి చేసి మన సాయుధ దళాల విజయాన్ని ప్రశ్నించారని కిషన్ రెడ్డి మండిపడ్డారు.పహల్గాం ఉగ్రదాడికి బుద్ధి చెప్తూ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది భారత్. దాయాదిపై విజయానికి గుర్తుగా అంతర్జాతీయంగా కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. అయితే ఈ విషయంలో బీజేపీ తీరుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. గురువారం నిర్వహించిన జై హింద్ ర్యాలీలో బీజేపీపై విరుచుకుపడ్డారు. ఆపరేషన్ సింధూర్ విషయంలో వాస్తవాలు చెప్పడం లేదంటూ ఆరోపించారు. మన సైనికుల పోరాటంతో పాటు దేశాన్ని అవమానించే విధంగా రేవంత్ మాటలు ఉన్నాయని కేంద్ర కిషన్ రెడ్డి తప్పుబట్టారు.


సైనికులకు సెల్యూట్ చేయడానికి బదులుగా, ఎన్ని రాఫెల్‌లను కాల్చివేశారని అడగడం సిగ్గుచేటు అన్నారు. ఇది భారత సైన్యం నైతికతను దెబ్బతీస్తుందన్న కిషన్ రెడ్డి. వారి అజ్ఞానాన్ని బహిర్గతం చేస్తుందన్నారు. ఢిల్లీ నుండి రాహుల్ చెప్పిన మాటలను రేవంత్ కాపీ చేస్తున్నాడన్న కిషన్ రెడ్డి, జాతీయ భద్రతను రాజకీయ అపహాస్యం చేస్తుందన్నారు. కాంగ్రెస్ నేత కుళ్లు రాజకీయాలు భారతదేశ దౌత్య లాభాలను, జాతీయ ప్రయోజ నాలను ప్రమాదంలో పడేస్తాయన్నా రు. మేము చప్పట్లు అడగమని, భారతదేశం విజయాల గురించి ఏడవడం ఆపండి అంటూ కిషన్ రెడ్డి హితబోధ పలికారు.పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకున్నారనే వాదనలు హాస్యాస్పదంగా ఉన్నాయన్న కేంద్ర మంత్రి, 1971 తర్వాత కాంగ్రెస్‌కు అవకాశం లభించింది. కానీ ఇప్పటికీ విఫలమైందన్నారు. 1971 యుద్ధం తర్వాత కాంగ్రెస్ 93,000 మంది పాకిస్తానీ యుద్ధ ఖైదీలను విడుదల చేసింది. కానీ పీవోకేను తిరిగి స్వాధీనం చేసుకోలేకపోయిందని విమర్శించారు. సర్జికల్ స్ట్రైక్స్ నుండి వైమానిక దాడుల వరకు ఆపరేషన్ సిందూర్ వరకు, మోదీ ఏ కాంగ్రెస్ పాలనలోనూ లేని దృఢ సంకల్పాన్ని ప్రదర్శించారని కిషన్ రెడ్డి వెల్లడించారు. యుపిఎ పాలనలో, ఉగ్రవాదం అదుపు లేకుండా పోయిందన్న కిషన్ రెడ్డి, మోదీ పాలనలో, సైన్యానికి ప్రతీకారం తీర్చుకునే అధికారం లభించిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులను అవమానిస్తోందన్నారు కిషన్ రెడ్డి. రేవంత్‌కు రాహుల్ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం సరికాదన్నారు. గతంలో అంజయ్యను రాజీవ్ గాంధీ అవమానించారన్నారు. రాహుల్ గాంధీని కలవడానికి రేవంత్ రెడ్డి 3 రోజులు వేచి ఉన్నాడని గుర్తు చేశారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పతనం ఖాయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కఠిన వైఖరి కారణంగా పాకిస్తాన్ ప్రపంచ బిచ్చగాడిగా దిగజారిందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత, కాశ్మీరీలు రికార్డు సంఖ్యలో ఓటు వేసి, భారత ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తున్నారని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. రాహుల్ గాంధీ అగ్నివీర్, డిజిటల్ ఇండియాను ఎగతాళి చేశారని, ఆ రెండూ ఇప్పుడు రక్షణ, ఫిన్‌టెక్‌లో ప్రపంచానికే రోల్ మోడల్‌గా నిలిచాయని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా, యుద్ధంలో ఏం జరిగిందో చెప్పడం లేదు. కానీ తిరంగా ర్యాలీతో రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ ప్రయత్నిస్తోందనేది కాంగ్రెస్ వాదన. అయితే తిరంగా ర్యాలీ అనేది రాజకీయ కార్యక్రమం కాదు. అది దేశానికి సంబంధించిన అంశమంటోంది బీజేపీ.

# ఆపరేషన్ సింధూర్ ముగియలేదు

## శత్రువు ఎక్కడున్నా వదిలేదీ లేదు

**టి మీడియా, మే 30,కాన్పూర్:**

మోదీఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశం ఎక్కడికైనా దూసుకువెళ్తుందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కాన్పూర్‌లో జరిగిన సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, ఈ అభివృద్ధి కార్యక్రమం ఏప్రిల్ 24న కాన్పూర్‌లో జరగాల్సి ఉండగా, పహల్గామ్ దాడి కారణంగా కాన్పూర్ పర్యటన రద్దు చేయాల్సి వచ్చిందని ప్రధాని అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో కాన్పూర్ బిడ్డ శుభం ద్వివేది కూడా



ఉగ్రవాదుల క్రూరత్వానికి బలైయ్యాడు. కూతురు ఐష్ణయ బాధను మనమందరం పంచుకోవాలి. ఆపరేషన్ సింధూర్ రూపంలో మన కుమార్తెలు, సోదరీమణుల కోపాన్ని ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు.పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల రహస్య స్థావరాలలోకి చొచ్చుకువెళ్లి, వారిని నాశనం చేశామని ప్రధాని మోదీ అన్నారు. మన సైన్యం ఎంత పరాక్రమం ప్రదర్శించిందంటే, పాకిస్తాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవలసి వచ్చిందన్నారు. ఈ స్వాతంత్ర్య పోరాట భూమి నుండి, భారత సైన్యం ధైర్యసాహసాలకు పదే పదే సెల్యూట్ చేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో వేడుకున్న శత్రువు ఎలాంటి భ్రమలో ఉండకూడదని పునరుద్ఘాటించారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశం మూడు సూత్రాలను నిర్దేశించుకుందని ప్రధాని మోదీ తెలిపారు.ముందుగా- ప్రతి ఉగ్రవాద దాడికి భారతదేశం తగిన సమాధానం ఇస్తుంది. దాని సమయం, పద్ధతి, పరిస్థితులను మన త్రివిధ దళాలు నిర్ణయిస్తాయి. రెండవది, భారతదేశం ఇకపై అణు బాంబు బెదిరింపులకు భయపడదు. దాని ఆధారంగా ఎవరూ ఎటువంటి నిర్ణయం తీసుకోరు. మూడవది, భారతదేశం ఉగ్రవాదానికి అధిపతిని, ఉగ్రవాదాన్ని పోషించే ప్రభుత్వాన్ని ఒకే దృష్టితో చూస్తుంది. పాకిస్తాన్ రాజ్య, రాజ్యేతర శక్తుల ఆటలు ఇక పనిచేయవు. సరళంగా చెప్పాలంటే కాన్పురియాలో, శత్రువు ఎక్కడికైనా భయపడి తరిమివేసతామని ప్రధాని మోదీ అన్నారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో, భారతదేశ స్వదేశీ ఆయుధాల బలాన్ని, మేక్ ఇన్ ఇండియా సత్తాను ప్రపంచం చూసిందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. మన భారత ఆయుధాలు, బ్రహ్మోస్ క్షిపణి శత్రువుల భూభాగంలోకి ప్రవేశించి విధ్వంసం సృష్టించాయి. లక్ష్యాలను నిర్ణయించిన చోట పేలుళ్లు జరిగాయి. స్వావలంబన భారతదేశం అనే సంకల్పం నుండి మనకు ఈ బలం లభించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.రక్షణ రంగంలో స్వావలంబనలో పెద్ద పాత్ర పోషిస్తుండటం మొత్తం రాష్ట్రానికే గర్వకారణమని ప్రధానమంత్రి అన్నారు. కాన్పూర్‌లో ఒక పాత ఆయుధ కర్మాగారం ఉన్నట్లుగానే, అటువంటి 7 ఆయుధ కర్మాగారాలను పెద్ద ఆధునిక కంపెనీలుగా మార్చామన్నారు. నేడు దేశంలోనే అతిపెద్ద రక్షణ కారిడార్ ఉత్తరప్రదేశ్‌లో నిర్మిస్తున్నారు. ఒకప్పుడు అక్కడి నుండి పరిశ్రమలు వలస వస్తున్న సమయంలో, ఇప్పుడు రక్షణ రంగానికి చెందిన పెద్ద కంపెనీలు అక్కడికి వస్తున్నాయని ప్రధాని వెల్లడించారు.పెద్ద మెట్రో నగరాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు, అన్ని వనరులు ఇప్పుడు మన కాన్పూర్‌లో కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సరైన ఉద్దేశాలు, దృఢ సంకల్పం, మంచి ఉద్దేశాలు కలిగిన ప్రభుత్వం ఉంటే దేశం, రాష్ట్ర అభివృద్ధికి ఎంత నిజాయితీగా కృషి చేయవచ్చో కాన్పూర్ మెట్రో ఒక నిదర్శనమన్నారు.ప్రధానమంత్రి మోదీ తన పర్యటన సందర్భంగా కాన్పూర్‌కు పెద్ద బహుమతిని ఇచ్చారు. 47 వేల 600 కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. కాన్పూర్ మెట్రో రైలు ప్రాజెక్టులోని చున్నిగంజ్ నుండి కాన్పూర్ సెంట్రల్ వరకు కొత్త భూగర్భ విభాగాన్ని ప్రారంభించారు. ఈ విభాగంలో 5 కొత్త భూగర్భ స్టేషన్లు (చున్నిగంజ్, బడా చౌరహా, నవీన్ మార్కెట్, నయగంజ్, కాన్పూర్ సెంట్రల్) ఉన్నాయి.కాన్పూర్ మెట్రో విస్తరణతో, లాల్ ఇమ్లి, జెడ్ స్క్వేర్ మాల్, గ్రీన్ పార్క్ స్టేడియం, పరేడ్ గ్రౌండ్, బుక్ మార్కెట్, సోమ్‌దత్ ప్లాజా వంటి ముఖ్యమైన ప్రదేశాలు నేరుగా మెట్రోకు అనుసంధానించడం జరుగుతుంది. ప్రస్తుతం, ఐఐటీ కాన్పూర్ నుండి మోతీజీల్ వరకు 9 స్టేషన్లు పనిచేస్తున్నాయి. ఇక అలాగే, ఘటంపూర్‌లో 660 మెగావాట్ల విద్యుత్ యూనిట్‌ను, పాంకిలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును కూడా ప్రధాని ప్రారంభించారు.

# కంటి తుడుపు

## అన్నదాతలకు మళ్లీ అన్యాయం

### ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా మద్దతు ధరలు

**టి మీడియా, మే 30,ఢిల్లీ:**

నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మళ్లీ అన్యాయం చేసింది. ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా బుధవారం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, రైతు సంఘాల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసి, కంటితుడుపు తతంగంగా ధరల నిర్ణయం చేసింది. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందని స్వీయభజన చేసుకునే బిజెపి దగాకోరుతనానికి కనీస మద్దతులో కొరవడ్డ చిత్తశుద్ధే ఒక ఉదాహరణ.ఏటేటా పెరుగుతున్న పెట్టుబడికి, మద్దతు ధరకీ లంగరు అందక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్న రైతాంగం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రక్షణ కోసం గావుకేక వేస్తోంది. 1995 %-% 2022 మధ్య దేశంలో 3 లక్షల 96 వేల 438 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వ్యవసాయం బతుకు భరోసా ఇవ్వక ప్రతిరోజూ దేశంలో 33 మంది అన్నదాతలు ప్రాణాలు తీసుకుంటున్నట్టు లెక్కలు వక్కాణిస్తున్నాయి. రైతు కన్నీరు కార్చిన చోట అభివృద్ధికి, ఆధునికతకీ అర్థమే లేదని సామాజికవేత్తలు తరచూ ఉటంకిస్తారు. మరి ఏటా ఇంతమంది రైతుల ఉసురు తీసుకుంటున్నా- పాలకులు ఏం అభివృద్ధి సాధిస్తున్నట్టు? ఎవరి సంపద సృష్టికి అహర్నిశలూ పాటు పడుతున్నట్టు?వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడ్డానికి 2006లో స్వామినాథన్ కమిషన్ కొన్ని విలువైన సూచనలు చేసింది. పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి



(సి2 ం 50 శాతం) గిట్టుబాటు ధర కల్పించాలని సిఫార్సు చేసింది. పాలకులు దానిని పట్టించుకున్నదే లేదు. పదకొండేళ్ళుగా మోడీ ప్రభుత్వం కిసాన్ ఉద్ధరిణిగా గొప్పలు చెప్పుకుంటూ, ఆచరణలో తీవ్ర ద్రోహానికి పాల్పడుతోంది. ఈ ఏడాది వరి మద్దతు ధర కేవలం రూ.69 పెంచింది. సాగు వ్యయం చాంతాడులా పెరిగితే %-% అది అందించిన సాయం ఉంగరపు తాడంత కూడా లేదు. మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ వంటి పంటలకు నిజమైన వృద్ధి రేటు ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. ఒక క్వింటా వరి ఉత్పత్తికి జాతీయ సగటు వ్యయం రూ.3135 కాగా, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర రూ.2369. పత్తికి రూ.16 వేల మేర కనీస మద్దతు ధర ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదించింది. కేంద్రం తన మద్దతును రూ.7710కే పరిమితం చేసింది. రాగులు, జొన్న, నువ్వులు, కంది వంటి పంటల విషయంలోనూ ఇదే దుస్థితి! మోడీ ప్రభుత్వ మద్దతు ధరల ప్రహసనం కేవలం కంటితుడుపునకే తప్ప - రైతుల కష్టనష్టాలను, కన్నీరునూ అరికట్టటానికి కాదని అర్థమవుతోంది.కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణ పథకాన్ని కొనసాగించటం గురించి గొప్పగా చెబుతూనే- దీనివల్ల ఖజానాపై రూ.15 వేల 640 కోట్ల భారం పడుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వాపోయారు. కొన్ని

3లో...


# పార్టీని కాపాడుకోవడమే తన అజెండా

## ఎమ్మెల్సీ కవిత



**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో :**

బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెడతారంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆమె మరోసారి మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. తాను కేసీఆర్‌కు రాసిన లేఖను లీక్ చేయడం వెనుక ఎవరి ప్రమేయం ఉందో తేలాలన్నారు. మీడియాతో మరోసారి చిట్‌చాట్ నిర్వహించిన కవిత తనకంటూ ప్రత్యేకంగా జెండా, అజెండా లేదని స్పష్టం చేశారు. పార్టీని కాపాడుకోవడమే తన అజెండా అని అన్నారు. కేసీఆర్ తప్ప మరో నాయకత్వాన్ని ఒప్పుకోనన్నారు. పెద్దాయనను ఎవరేమన్నా ఊరుకోనని, ఎన్నో ఆవేదనలు భరించలేక, పార్టీని కాపాడుకోవాలనే లేఖ రాశానట్టు చెప్పారు.భాగ్య రెడ్డి వర్మ, పీవీ నరసింహరావు వర్ధంతి కార్యక్రమాలను జాగృతి ఆధ్వర్యంలో చేశామని.. అప్పట్లో తెలంగాణ బొగ్గు గని సంఘంలో కొత్త నాయకత్వాన్ని వ్యతిరేకించారని చెప్పారు. యువతరానికి సింగరేణి జాగృతిలో అవకాశం కల్పించామని.. కేసీఆర్ దయవల్లనే సింగరేణి వారసత్వ ఉద్యోగాల్లో యువతకు ప్రాధాన్యత దక్కిందని తెలిపారు కవిత.కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌కు నోటీస్ ఇస్తే బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఎందుకు స్పందించలేదని కవిత ప్రశ్నించారు. లేఖలో ప్రస్తావించిన అంశాలు ప్రజలు అనుకునేవేనని స్పష్టం చేశారు. బీజేపీ వైపు బీఆర్ఎస్ చూడొద్దన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలు బాగుపడలేదని చెప్పారు. బీజేపీలో బీఆర్ఎస్‌ను కలిపేస్తామని తాను జైల్లో ఉన్నప్పుడే చెప్పారని, అయితే విలీనాన్ని తాను ఒప్పుకోనని అప్పుడే చెప్పానన్నారు. కేసీఆర్‌కు కుటుంబం కంటే ప్రజలంటేనే మక్కువ అని చెప్పారు. లెటర్ రాయడంలో తన తప్పేం లేదన్నారు.



# గిరిజనుల కోసం ప్రత్యేక రోడ్లు

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**టి మీడియా, మే 30,అమరావతి :**

ఎన్నికల హామీ ఇచ్చిన విధంగా గిరిజనుల కోసం రోడ్డు ఏర్పాటు చేసినట్టు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చెప్పారు. పూర్తి చేసిన రోడ్లకు సంబంధించిన ఫొటోలను కూడా ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టు ద్వారా తెలిపారు. "గిరిజన గ్రామాలకు, PVTG ప్రాంతాలకు రహదారులు నిర్మించాలనే ఉద్దేశ్యంతో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ PM జన్ మన్ పథకం ద్వారా అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం, లక్కవరం నుండి చీదిగోంది వరకు దాదాపు రూ.87.19 లక్షల వ్యయంతో 1.01 కి.మీ రహదారి నిర్మించడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా దాదాపు 183 మంది గిరిజనులకు రహదారి సమస్య పరిష్కారం అయ్యింది" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు . ఇక, "సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, దాదాపు రూ.1,000 కోట్ల నిధులతో - గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ప్రారంభించిన అడవి తల్లి బాట కార్యక్రమంలో భాగంగా, ఇన్నేళ్లుగా సరైన రోడ్లు లేక వైద్యానికి, అవసరాలకు ఇబ్బందిపడుతున్న గిరిజన గ్రామాలకు రోడ్ల నిర్మాణాన్ని చేయడం ద్వారా వారి ఇబ్బందులు తొలగించి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, వారికి అభివృద్ధిని చేరువ చేస్తోంది.."అని ట్విట్టర్‌లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పేర్కొన్నారు .

# ప్రొఫెషన్ ఏదైనా.. సైడ్ ప్రొఫెషన్ మాత్రం

- **పాక్‌కు సమాచారం ఇచ్చిన మరొనక్క అరెస్ట్**

**టి మీడియా, మే 30, ఢిల్లీ:**

భారత్‌- పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కొందరు ఇండియన్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల తీరు చర్చనీయాంశం అవుతోంది. ఆంక్షలు అమల్లో ఉన్నప్పటికీ.. పాకిస్తాన్‌కు భారతదేశానికి సంబంధించిన సమాచారం ఇస్తూ, సోషల్ మీడియాలో వీడియోలు అప్‌లోడ్ చేయడం సంచలనం సృష్టిస్తోంది. ఇలాంటివారిపై కేంద్ర నిఘా సంస్థలు ఫోకస్ పెట్టడంతో ఒక్కొక్కరి బండారం బట్టబయలు అవుతోంది. తాజాగా సర్కార్ కొలువులో ఉన్న వ్యక్తి పాకిస్తాన్ ఐఎస్ఐకు సమాచారం ఇస్తూ దొరికిపోయాడు. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు మరువక ముందే, పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేశాడనే ఆరోపణలపై మహారాష్ట్రకు చెందిన ఒక యువకుడిని భారత నిఘా సంస్థ అరెస్టు చేసింది. రవి కుమార్ వర్మ అనే యువకుడిని మహారాష్ట్ర %ఖూ% అదుపులోకి తీసుకుంది. థానేలోని కల్వా నివాసి అయిన రవి, నావల్ డాక్‌లో జూనియర్ మెకానికల్ ఇంజనీర్‌గా పనిచేశాడు. అయితే 14 భారతీయ జలాంతర్గాములు, యుద్ధనౌకల గురించి పాకిస్తాన్‌కు సమాచారం అందించాడని రవిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో రవిని అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ, ఈ సమాచారాన్ని



పాకిస్తాన్‌కు ఎలా అందించాడని ప్రశ్నిస్తున్నారు. మహారాష్ట్ర ఏటీఎస్ నుండి అందిన సమాచారం ప్రకారం, రవి కుమార్ వర్మ పాకిస్తాన్ నిఘా సంస్థ ISIకి చెందిన రెండు ఫేస్‌బుక్ ఖాతాలతో సంప్రదింపులు జరిపాడు. ఈ రెండు ఫేస్‌బుక్ పేజీలు పాయల్ శర్మ, ఇస్ప్రీత్ పేరిట సృష్టించబడ్డాయి. ఈ రెండు ఫేస్‌బుక్ పేజీలలో, రవి వర్మ 14 జలాంతర్గాములు, యుద్ధనౌకల గురించి సమాచారాన్ని పంచుకున్నాడు. యుద్ధనౌకలు, ఇతర నౌకల ముఖ్యమైన సమాచారం, ఛాయాచిత్రాలను కూడా రవి పంపినట్లు మహారాష్ట్ర %ఖూ% అధికారులు గుర్తించారు. నావల్ డాక్ ప్రాంతంలో మొబైల్ ఫోన్లు నిషేధించినందున, రవివర్మ అక్కడి యుద్ధనౌకల డిజైన్లు, ఇతర వివరాలను గుర్తుంచుకునేవాడు. అప్పుడు అతను పాయల్ శర్మ, ఇస్ప్రీత్ అనే ఫేస్‌బుక్ పేజీలలో వాటి సమాచారాన్ని పంచుకునేవాడు. రవి ఈ సమాచారాన్ని ఆడియో, టెక్స్ట్ ఫార్మాట్‌లో పంపేవాడని దర్యాప్తులో తేలింది. రవివర్మ నవంబర్ 2024 నుండి పాకిస్తానీ ఫేస్‌బుక్ ఖాతాతో సంప్రదింపులు జరుపుతున్నాడు. పాయల్ శర్మ, ఇస్ప్రీత్ పేరిట పాకిస్తానీ నిఘా ఏజెంట్ల ఫేస్‌బుక్ ఖాతాలు సృష్టించారని మహారాష్ట్ర %ఖూ% తెలిపింది. రెండు పేజీల నుండి, రవివర్మను ఒక ప్రాజెక్ట్ కోసం యుద్ధనౌకల గురించి సమాచారం అడుగుతున్నారు. హనీట్రాప్‌లో చిక్కుకున్న రవివర్మ, ఈ సమాచారాన్ని పాయల్ శర్మ, ఇస్ప్రీత్‌లకు పదే పదే పంపుతున్నట్లు గుర్తించారు. ఇదిలావుంటే, రవి వర్మకు సంబంధించి మరో ముఖ్యమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. రవి త్వరలో పెళ్లి చేసుకోబోతున్నాడు. కానీఏటీఎస్ అతన్ని అరెస్టు చేసిన తర్వాత అతని వివాహం రద్దు అయ్యినట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితమే, అతని తల్లి ఆ సంబంధాన్ని ఖరారు చేసింది. దేశ ద్రోహం చేసిన వ్యక్తికి తమ కూతురిని ఇచ్చి వివాహం చేయబోమని ఆ అమ్మాయి కుటుంబం తేల్చి చెప్పింది. నిశ్చితార్థం మాత్రమే జరిగి, రవి రహస్యం బయటపడటం మంచిదైంది. ఆ వివాహం జరిగి ఉంటే, అతని కూతురి జీవితం నాశనమై ఉండేదన అమ్మాయి కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్

**టీ మీడియా, మే 30, వనపర్తి బ్యూరో :**

అసదుద్దీన్ ఓవైసీ %డ% అక్బరుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు మజీద్ హుస్సేన్ నాంపల్లి ఎమ్మెల్యే సహకారంతో పెబ్బేరు మున్సిపాలిటీ 11వ వార్డు చెందిన కటికల సమత కి సిఎం రిలీఫ్ ఫండ్ కింద 11000/- రూపాయలు, 11వ వార్డు చెందిన గుజ్జుల భాగ్యమ్మకి 6000/- రూపాయలు మంజూరు చేయించి చెక్కును అందించిన ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ ఈ సందర్భంగా లబ్ధిదారులు అసదుద్దీన్ ఓవైసీని అక్బరుద్దీన్ ఓవైసీని, ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మండల ఉప అధ్యక్షుడు జకీర్,ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజు ,జనరల్ సెక్రటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, నాయకులు ఇర్ఫాన్,రెహన్, తదితరులు పాల్గొన్నారు.



## దాబాలో రూ.3కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో:**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా హెరాయిన్?ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రూ.3 కోట్ల విలువ చేసే కేజీన్నర హెరాయిన్?ను స్వాధీనం చేసుకోగా, రాజస్థాన్? రాష్ట్రంలోని నాగ్?పూర్?కు చెందిన వికాస్? సాహు అనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుడి నుంచి హెరాయిన్?తో పాటు ఓపీఎం, పోపీ స్ట్రా, డ్రై గాంజాను స్వాధీనం చేసుకున్నట్లు సైబరాబాద్? సీపీ అవినాశ్? మహంతి తెలిపారు. సైబరాబాద్? సీపీ మీడియా సమావేశం నిర్వహించారు. సైబరాబాద్? సీపీ అవినాశ్? మహంతి తెలిపిన వివరాలు ప్రకారం, మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ నుంచి డ్రగ్స్ తెస్తున్నట్లు గుర్తించారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులు ధూల్?పేటకు చెందిన సలీం, జల్పల్లికి చెందిన రాజు, మధ్యప్రదేశ్?కు చెందిన గణపత్?లుగా గుర్తించారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. షాద్?నగర్?లోని సంజుభాయ్ మార్వాడి దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్న వికాస్ సాహుతో పాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో దాబా యజమాని సంజుభాయ్?తో కలిసి వికాస్? గంజాయి విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల అతడు మరణించడంతో దాబాను వికాస్ సాహు నిర్వహిస్తున్నాడు. దాబాకు వచ్చే వారికి కూడా డ్రగ్స్ విక్రయించినట్లు విచారణలో తేలినట్లు చెప్పారు.

## వ్యవసాయ పనులు ప్రారంభించాలి

- **డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**టీ మీడియా, మే 30, వనపర్తి బ్యూరో :**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సాగు నీటి వరప్రదాయని అయిన ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నిండటంతో ఎనిమిది (8) గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులు తుండటం, వర్షాలు కూడా తొందరగా వచ్చిన నేపథ్యంలో రైతులు వెంటనే వరి నార్లు పోసుకునే వ్యవసాయ పనులు ప్రారంభించాలని, ఈ రోహిణికార్తిలోనే వరి నార్లు పోసుకోవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రైతులకు సూచించారు. జూరాల ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాలోని భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ వంటి పలు సాగు నీటి వనరులకు పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటున్నందున వరి నార్లు పోవుకునే పనులు తొందరగా ప్రారంభించాలని చిన్నారెడ్డి అన్నారు. ఖరీఫ్ సీజన్ లో తొందరగా వరి నార్లు పోసుకుంటే మంచి దిగుబడి వస్తుందని, కోతలు కూడా తొందరగా పూర్తి చేసుకోవచ్చుని, రబీ సీజన్ లో కూడా తొందరగా వ్యవసాయ పనులు ప్రారంభించే అవకాశం ఉంటుందని, అప్పుడు ఉండే అధిక ఎండలతోపాటువడగళ్ళ వర్షాల ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు జూరాల, ఇతర ప్రాజెక్టుల సాగునీటిని రైతులకు సమానంగా అందించాలని, వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలు రైతులకు సకాలంలో అందించాలని, విద్యుత్ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి సూచించారు.

## ఆర్టిఐ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

- **హాజరైన ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**

**టీ మీడియా, మే 30, వనపర్తి బ్యూరో :**




ప్రతి ఒక్క పౌరుడు సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి ఉండాలని ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ అన్నారు. శుక్రవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశాని ముఖ్య అతిథిగా ఆయన హాజరై, మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి అంతమొందించి, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకంగా అమలు జరగాలని ఇలాంటి చట్టాలు అమలు చేయబడ్డాయని అన్నారు. ప్రతి పౌరుడు చట్టం పై అవగాహన పెంచుకుని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు రవి కుమార్ కి, కమిటీ సభ్యులకి నియమాల పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ కి జిల్లా కమిటీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు బాజ శేఖర్, అడాకుల మండల ప్రధాన కార్యదర్శి మామిళ్ళ శ్రీనివాస్, పెబ్బర్ మండల అధ్యక్షులు శివరాజ్, మధనపురం మండల అధ్యక్షులు కావలి అశోక్ కుమార్, శ్రీరంగపురం మండల అధ్యక్షులు మేకల అశోక్, పెద్దమందడి మండల అధ్యక్షులు నక్క కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేను క్షమాపణలు చెప్పను

- **నటుడు కమల్ హాసన్**

**టి మీడియా, మే 30,ఢిల్లీ:**



కన్నడ భాషను అవమానించినందుకు ప్రముఖ నటుడు కమల్‌హాసన్‌ని క్షమాపణ చెప్పాలని కన్నడ సంఘాలు, బిజెపి నేతలు డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పాలనే డిమాండ్‌ను కమల్‌హాసన్ తోసిపుచ్చారు. తానేమి తప్పు చేయలేదని, తప్పు చేస్తే కచ్చితంగా క్షమాపణలు చెబుతానని ఆయన అన్నారు. 'ఇది నా జీవనశైలి. దయచేసి దాన్ని చెడగొట్టకండి. మనదేశం ప్రజాస్వామ్య దేశం. నేను చట్టం%ొ% న్యాయాన్ని నమ్ముతాను' అని ఆయన అన్నారు. నన్ను బెదిరించి క్షమాపణలు చెప్పించలేరు. కన్నడపై నా ప్రేమ నిజం. ప్రత్యేక ఎజెండా ఉన్నవారికి మాత్రమే నా మాటలపై అభ్యంతరం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.



## సన్నబియ్యం పంపిణీ మోసాలకు చెక్

**ఈపాస్ యంత్రాల ఉన్నతీకరణకు చర్యలు**

**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో:**

ప్రజా పంపిణీ పారదర్శకంగా ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలురకాల సంస్కరణలు తీసుకొచ్చింది. ఈసారి ఏకంగా బియ్యం పంపిణీ చేసేందుకు ఉపయోగించే ఈపాస్ యంత్రాల ఉన్నతీకరణకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వం మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి జూన్‌లో పంపిణీ చేయాలని నిర్ణయించడంతో దానికి సంబంధించిన కార్యాచరణలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. బియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా ఈపాస్ యంత్రాల్లో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసే ప్రక్రియ చేపట్టారు. గోదాం నుంచి రేషన్ దుకాణం, వినియోగదారుడి వరకు ఎక్కడా తేడా రాకుండా యంత్రాలను ఉన్నతీకరిస్తున్నారు. దీనికి పౌరసరఫరాల శాఖ కార్యా లయంలోనూ, స్టేజి-2 గోదాంలోనూ ప్రత్యేకంగా అధికారిని కేటాయించారు. ఈ నెలాఖరుకల్లా మూడు మాసాలకు సంబంధించిన బియ్యాన్ని సమకూర్చేందుకు అధికారులు నేరుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి పర్యవేక్షిస్తున్నారు.

**తూకాల్లో మోసాలకు చోటు లేకుండా**

ప్రభుత్వం ఈపాస్ యంత్రాల్లో (రేషన్ పంపిణీ చేసే) తాజాగా ప్రవేశపెట్టిన 3.2 వర్షన్ సాఫ్ట్‌వేర్‌తో పలురకాల ప్రయోజనాలున్నాయి. అధికారుల జవాబుదారీతనం మరింత పెరిగేలా పొందుపరిచారు. బియ్యం గోదాం నుంచి రేషన్ దుకాణం చేరే వరకు అధికారులదే బాధ్యత. గతంలో గోదాం నుంచి లారీ బయలుదేరిన తర్వాత అధికారుల బాధ్యత కాకపోవడంతో పట్టించుకునేవారు కాదు. ప్రస్తుతం రేషన్ దుకాణానికి సరకు చేరాక డీలర్ యంత్రంలో వేలిముద్ర పెట్టి క్వింటాళ్లను నమోదు చేయాల్సి ఉంటుంది. దీనికితోడు తూకాల్లో అవకతవకలు చోటుచేసుకోకుండా తయారు చేశారు. గతంలో చాలా మంది తూకాల్లో మోసాలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయి. అలాంటి వాటికి అడ్డుకట్ట పడనుంది. వినియోగదారుడికి ప్రయోజనం చేకూర్చేలా రూపొందించారు.



## కారు పార్కింగ్ గొడవ

- **రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్య**

**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో:**

సిటీలో జీవనం అంటే ఆషామాషీ కాదు. ప్రస్తుతం సర్వత్రా ప్లాట్ కల్చర్ నడుస్తుంది. అయితే అపార్టుమెంట్‌లో సర్వసౌఖ్యాలు సమకూర్చే యజమానులు ఒక్కోసారి పార్కింగ్‌కు సరిపడా స్థలం చూపించరు. దీంతో పార్కింగ్ విషయమై తరచూ గొడవలు నిత్యం ఏదో ఒక మూల జరుతూనే ఉంటాయి. తాజాగా ఓ అపార్ట్‌మెంట్ వద్ద జరిగిన ఘర్షణలో ఏకంగా ఒకరు ప్రాణాలే కోల్పోయారు. ఈ ఘటన హైదరాబాద్‌లోని చైతన్యపురి ఠాణా పరిధిలో మే 21న చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే..తెలంగాణలోని ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గంద్ర నాగిరెడ్డి (48) వృత్తిరిత్యా రియల్ ఎస్టేట్ వ్యాపారి. ఆయన కుటుంబంతోపాటు గత 13 ఏళ్లుగా కొత్తపేట వైష్ణవి రుతిక అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్నారు. అదే అపార్టుమెంట్ ఫ్లాట్ నంబరు 402లో అద్దెకు ఉంటున్న సూరి కామాక్షి ఇంటికి తాజాగా ఆమె అల్లుడు కృష్ణ జివ్వాజి వచ్చారు. కృష్ణ పని నిమిత్తం రాజమండ్రి నుంచి వచ్చాడు. దీంతో అతడు తన కారును అపార్టుమెంట్ ఆవరణలోని పార్కింగ్ స్థలంలో పార్క్ చేశాడు. ఆ సమయంలో బయటకు వెళ్లిన నాగిరెడ్డి కాసేపటి తర్వాత అపార్ట్‌మెంట్‌కు తిరిగొచ్చాడు. అయితే నాగిరెడ్డి తన కారును కృష్ణ కారు వెనక స్థలంలో పార్క్ చేశాడు. ఇంతలో కృష్ణ తిరుగు ప్రయాణం కోసమని కిందికి వచ్చాడు. ఈ క్రమంలో తన కారుపై గీతలు ఉండటం గమనించి.. అందుకు తన కారువెనక పార్క్ చేసిన నాగిరెడ్డి కారు కారణమని భావించాడు. దీంతో అతడు వాచ్‌మెన్‌తో చెప్పి నాగిరెడ్డిని కిందికి రప్పించాడు. నాగిరెడ్డి రావడంతోనే కృష్ణ అతడిపై దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టాడు. దీంతో నాగిరెడ్డి చెవిలోంచి రక్తం, నోటి నుంచి నురగ కక్కుతూ కిందపడిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆగ్రహించిన మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు నాగిరెడ్డి స్పృహ తప్పగానే కృష్ణ అక్కడి నుంచి పరారయ్యాడు. అతడి అత్త కామాక్షి ఇంటికి తాళం వేసి అక్కడి నుంచి ఉడాయించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ఇంత జరిగినా పోలీసులు నిందితుడిని అరెస్టు చేయకపోవడాన్ని అపార్టుమెంట్ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో ఈ కేసు వెలుగులోకి వచ్చింది.




## కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం

- **రోడ్డు చీఫ్ ఇంజనీర్ అరెస్ట్**

**టి మీడియా, మే 30, భువనేశ్వర్ :**

రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో రోడ్ ప్లాన్ చీఫ్ ఇంజనీర్‌గా బైకుంత నాథ్ సారంగి అనే వ్యక్తి ఉద్యోగం చేస్తున్నారు. ఆయనకు చెందిన 7 ప్రాంతాలపై శుక్రవారం (మే 30) విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో అతడి నివాసం నుంచి రూ.2 కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. అవినీతి, అక్రమ ఆస్తుల కేసులో ప్రభుత్వం జరిపిన ఈ దాడిలో లెక్కకు మించి ఆస్తులు బయటపడ్డాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది. ఒడిశాలోని అంగుల్, భువనేశ్వర్, పిపిలి (పూరి) లోని ఏడు ప్రదేశాలలో ఏకకాలంలో జరిపిన దాడుల్లో విజిలెన్స్ విభాగం దాదాపు రూ.2.1 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. సారంగికి చెందిన ఆ ఏడు ప్రదేశాలు ఇవే.. అంగుల్‌లోని కరడగాడియాలో రెండంతస్తులో ఉన్న నివాస ఇల్లు, భువనేశ్వర్‌లోని దుండుమాలో ఒక ఫ్లాట్, పూరీలో మరో ఫ్లాట్, అంగుల్‌లోని శిక్షకపదలో సారంగి బంధువు ఇల్లు, అంగుల్‌లో అతడి తండ్రి ఇల్లు, అంగుల్‌లో రెండంతస్తుల తండ్రి భవనం, కార్యాలయ గది.. ఈ ఏడు ప్రదేశాల్లో ఏక కాలంలో దాడులు జరిగాయి. అయితే ముందే విషయం తెలుసుకున్న సారంగి.. విజిలెన్స్ అధికారులు వచ్చేసరికి తన ఫ్లాట్ కిటికీలోంచి రూ.500 నగదు కట్టలను వీధిలోకి విసిరి పారవేసేందుకు ప్రయత్నించాడు. అనంతరం సాక్షుల సమక్షంలో ఆ నోట్ల కట్టలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంగుల్‌లోని సారంగి నివాసంలో రూ.1.1 కోట్లు, భువనేశ్వర్ ఫ్లాట్‌లో మరో కోటి రూపాయలు దొరికాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరిగాయి. ఎనిమిది మంది డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (%ఋూ%లు), 12 మంది ఇన్స్పెక్టర్లు, ఆరుగురు అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్లు (%ూూ×%) సహా 26 మంది పోలీసు అధికారుల బృందం ఈ సోదాలు నిర్వహించింది. సారంగి నివాసంలో లభ్యమైన నగదు కట్టలను లెక్కిస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఎక్కువగా రూ. 500 నోట్ల కట్టలు, కొన్ని రూ. 200, రూ.100, రూ. 50 నోట్ల కట్టలు కూడా ఈ అవినీతి అధికారి ఇంట దొరికినట్లు అధికారులు తెలిపారు. నగదు లెక్కింపు ఇంకా కొనసాగుతోంది.

## అందుబాటులో మెరుగైన వైద్యం

- **ఎమ్మెల్యే వివేక్**

**టి మీడియా, మే 30,చెన్నూర్:**



చెన్నూరు పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకే పట్టణంలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వెనుక భాగంలో రూ.13లక్షల నిధులతో నిర్మించిన బస్తీ దవాఖానను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% తను ఎన్నికైన మొదటి నుంచి ప్రజలకు వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల వైద్య బృందాలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలకు సూచనలు ఇవ్వాలని, సీజన్ వ్యాధులు ప్రభలకుండా తగు చర్యలు తీసుకుంటూ వైద్య సేవలకు వచ్చిన రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ మెరుగైన సేవలు అందివాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సత్యనారాయణ, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు బాధితులకు తగిన న్యాయం చేస్తాం

- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**టీ మీడియా, మే 30, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణ భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణకు సహకరించాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వ్యాపార సంస్థల యజమానులతో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి నిర్వహించిన సమావేశానికి శాసన సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో వ్యాపార సముదాయాలు, ఇల్లు కోల్పోయే ప్రతి ఒక్కరికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా అందరిని ఒప్పించే పని చేస్తామని పేర్కొన్నారు. వనపర్తి పట్టణం నుంచి పెబ్బేరు రహదారి, పానగల్ రహదారి విస్తరణకు సంబంధించి వ్యాపారస్తులను ఇళ్ల యజమానులను ఇబ్బంది పెట్టి రోడ్డు విస్తరణ చేపట్ట దలుచుకోలేదని, రోడ్డు విస్తరణను యజమానులను ఒప్పించి తగిన నష్ట పరిహారం ఇచ్చి విస్తరణ మాత్రం తప్పకుండా జరుగుతుందన్నారూ. పానగల్ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించడం లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం వంటి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి వనపర్తి - పెబ్బేరు రోడ్డు విస్తరణ అనేది భావి తరాలకు, వనపర్తి గౌరవాన్ని కాపాడటానికి చాలా ముఖ్యమని అందువల్ల వ్యాపారస్తులు రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు. వనపర్తికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఎక్కడ లేనివిధంగా సైఫాన్ డ్యామ్, చారిత్రాత్మక పాలిటెక్నిక్ కళాశాల ఇక్కడే ఉన్నాయన్నారు. రోడ్డు ఎన్ని ఫీట్లలో ఉండాలి అనేది ఇప్పటికే టౌన్ ప్లానింగ్ ద్వారా రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా ఒకటి రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ తో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ఒకే ప్లాట్ ఫాం పద్ధతిలో వంకరలు లేకుండా అలన్మెంట్ ఉంటుందన్నారు. వనపర్తి పట్టణానికి 2000 సంవత్సరంలోనే ప్లాన్ తయారు చేసి 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదించడం జరిగిందన్నారు. రోడ్డు విస్తరణ ప్రజలకు చాలా అవసరమని, విస్తరణ వల్ల ఎక్కువ లాభం రోడ్డు పక్కన ఉన్న వ్యాపారస్తులకు కలుగుతుందన్నారు. కొంత స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ ఇవ్వడం, పూర్తిగా స్థలం కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారికి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం టి.డి.ఆర్ తీసుకోవడం చాలా లాభదాయకమని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో డెవలపర్స్ కు అమ్ముకొని నాలుగింతల లాభం పొందవచ్చు అన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులు వారి వాదనలు, అభ్యర్థనలు తెలిపారు. ముందుగా రోడ్డు మధ్యభాగం ఎక్కడి నుంచి కొలతలు చేస్తారో నిర్ణయించాలని అదేవిధంగా రోడ్డు విస్తరణ వంద ఫీట్లు కాకుండా 70 నుంచి 80 ఫీట్ల కు కుదించాలని కోరారు. వ్యాపారస్తుల తరపున అడ్వకేట్ నిరంజన్ పాషా తమ వాదనలు వినిపించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెరియార్‌కు కులం రంగు పూసే ప్రయత్నం

- కేంద్రంపై విజయ్ ఘాటు విమర్శలు



**టి మీడియా, మే 30, చన్నై:**
యూపీఎస్‌సీ పరీక్షలో పెరియార్? కులం గురించి ప్రశ్న అడగడాన్ని తమిళగ వెట్రీ కజగం (టీవీకే) అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్? ఖండించారు. సామాజిక సంస్కర్త అయిన పెరియార్?కు కులం రంగు పులమడమే లక్ష్యంగా ఇలాంటి ప్రశ్న వేశారని ఆరోపించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీరును ఆయన ఎండగట్టారు. తంథై పెరియార్?కు కులం రంగు వేశారు. యూపీఎస్?సీ పరీక్షలో కులం గురించి ప్రశ్న అడగడం ఖండించదగిన విషయం' అని విజయ్ అన్నారు. తమిళనాడు రాజధాని చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో విజయ్ మాట్లాడుతూ విజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. యూపీఎస్?సీ సివిల్ సర్వీసెస్? ప్రిలిమినరీ పరీక్షలో ఆత్మగౌరవ ఉద్యమ స్థాపకుడి గురించి ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్న వేశారు. దాని కింద పెరియార్? రామస్వామి అనే ఆప్షన్ కూడా ఉంది. అక్కడితో ఆగకుండా ఆయన పేరు పక్కన 'నాయకర్?' కులాన్ని కూడా సూచించారు. ఇది కాస్త సోషల్ మీడియాలో వివాదంగా మారింది. 1929లోనే పిరియార్? కులానికి వ్యతిరేకంగా పోరాడారు. అలాంటి అతనికి కులం రంగు పూయడమేంటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

**కుల, మతాల విభజన వద్దు!**
కుల, మత అంశాలతో మనసును పాడుచేసుకోవద్దంటూ ఈ సందర్భంగా విజయ్ విద్యార్థులకు సూచించారు. కుల, మతాల ఆధారంగా మనుషుల విభజనను తోసిపుచ్చాలని కోరారు. 10, 12వ తరగతుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించిన తరువాత ఆయన వారికి పలు సూచనలు చేశారు. ఈ ప్రకృతికి మతం, కులం ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఈ ప్రజాస్వామ్యం అందరికీ సమాన అవకాశాలు ఇచ్చింది. విద్యార్థులారా, ప్రజాస్వామిక విలువలను పాటించాలని మీ కుటుంబ సభ్యులకు చెప్పండి. అవినీతి కార్యకలాపాలకు దూరంగా ఉండే, విశ్వసనీయత కలిగిన వ్యక్తులను ఓటు వేయాలని కోరండి. కులం, మతం ఆధారంగా విభజనను తోసిపుచ్చండి. అలాంటి అంశాలతో మీ మనస్సును పాడుచేసుకోకండి. సూర్యుడు, వరణుడు వంటి వాటితో నెలవైన ప్రకృతికి ఆ భేదం ఉందా? డ్రగ్స్‌ను దూరం పెట్టినట్టే ఈ కులం, మతం లాంటి వాటిని దరిచేరనీయవద్దు. ప్రజాస్వామ్యం ఉన్నప్పుడే ఈ ప్రపంచంలో స్వేచ్ఛ ఉంటుంది" అని విజయ్ అన్నారు.

## ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల, హరీశ్‌రావు కలిశారు

- కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు
- మహేశ్ కుమార్ గౌడ్



**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో :**
సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారని అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని టీపీసీసీ( తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన బీఆర్ఎస్?, బీజేపీలపై పలు విమర్శలు గుప్పించారు. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయూ కూడా గుర్తించి అపర కాళీ అని మెచ్చుకున్నారని మహేశ్? కుమార్? గౌడ్? గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి మోదీకి పోలిక ఏంటని ఆయన ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్? సయోధ్య : బీజేపీ, బీఆర్ఎస్ సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారని మహేశ్? కుమార్ గౌడ్? అన్నారు. బండి సంజయ్‌ను బీజేపీ అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?తో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? అని అన్నారు. బీజేపీ నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారని? అన్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారని మహేశ్? కుమార్? గౌడ్ అన్నారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారని ఆరోపించారు. ఈటల రాజేందర్ మోదీ పార్టీలో ఉన్నారా? కేసీఆర్ పార్టీలో ఉన్నారా కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల కేసీఆర్‌తో చేతులు కలుపుతున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు.



## గోబెల్స్ కూడా సిగ్గుపడేలా అబద్ధాలు

- చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన జగదీష్ రెడ్డి

**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్: ఆంధ్రా మహానాడులో తెలంగాణ ముచ్చటెందుకని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. గోబెల్స్ కూడా సిగ్గుపడేలా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. మహానాడులో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. 2004తోనే తెలంగాణలో చంద్రాబాబు చరిత్ర ముగిసిందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధి ఆయన వల్లే జరిగిందంటే నవ్వొస్తుందంటూ ఎద్దేవా చేశారు. 2004లో సమైక్య ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం రూ.26 వేల లోపేనని స్పష్టం చేశారు. 2014 నుంచి ఆంధ్రలో మీ ఐదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి ఒక్కసారి గుర్తుచేసుకోవాలంటూ చరకలంటించారు. కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని చెప్పారు. అన్నిరంగాలు అభివృద్ధిలో దూసుకుపోయాయని వెల్లడించారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన సమయంలో తెలంగాణాలో రూ.1.12 లక్షల తలసరి ఆదాయముంటే.. కేసీఆర్ పాలనలో రూ.3.70 లక్షలకు చేరిందన్నారు. ఇప్పటికి కూడా ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయ రూ.2.50 లక్షలు మాత్రమేనని వెల్లడించారు. నిజంగా మీ పరిపాలన గొప్పదే అయితే ఏపీ ఆదాయం ఎందుకు పెరుగుతలేదని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ మీద ఆయనకు ప్రేమలేకన లేదా ఎప్పటికైనా హైదరాబాద్‌కు రావాల్సిందే కాబట్టి ఆంధ్రను వాడుకుని వదిలేద్దామనుకుంటున్నారా అని నిలదీశారు. చంద్రబాబు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం..

- జిల్లాల ప్రతినిధుల ఎంపిక!

**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఏర్పాట్లుతెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రం నలుమూలలా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో వివిధ వేడుకల్లో పాల్గొననున్నారు. అదేవిధంగా, జిల్లాల్లో జరిగే వేడుకల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మొత్తం 32 జిల్లాలకూ మంత్రులు, సలహాదారులు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులను ప్రతినిధులుగా నియమించింది. వీరు ఆయా జిల్లాల్లో జరిగే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారవేడుకల సందర్భంగా ప్రతి జిల్లాలో ముందుగా తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరులకు నివాళులు అర్పించనున్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేలా ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. ఇక జిల్లాల వారీగా ఎవరు ఏ ప్రాంతాల్లో ప్రతినిధులుగా హాజరవుతారన్న వివరాలను ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వుల రూపంలో విడుదల చేసింది.



## మానవతను చాటిన మంత్రి సీతక్క

**టి మీడియా, మే 30,హైదరాబాద్ :**
రాష్ట్ర మంత్రి సీతక్క తన మానవత్వాన్ని మరోసారి చాటుతూ, అత్యవసర పరిస్థితిలో ఉన్న ఒక వ్యక్తికి వెంటనే సహాయం చేశారు. పంజాగుట్ట ఫ్లైఓవర్ ఒక వాహనదారుడు ప్రయాణిస్తున్న సమయంలో అకస్మాత్తుగా మూర్ఛకు గురై కిందపడిపోయాడు. అదే సమయంలో అటుగా తన కాన్వాయ్‌లో వెళ్తున్న సీతక్క ఆ దృశ్యాన్ని గమనించారు. వెంటనే స్పందించిన ఆమె, తన వాహనాన్ని ఆపాలని చెప్పి వాహనం దిగి, ఆ వ్యక్తి వద్దకు చేరుకున్నారఆ వ్యక్తి స్పృహలోకి రాకుండా ఉండడంతో, ఆయన చేతిలో తాళం చెవులు ఉంచి, తాను అక్కడే నిలిచి స్పృహలోకి వచ్చే వరకూ చూస్తూ ఉన్నారు. వెంటనే అతనికి వైద్య సహాయం అందించేందుకు సమీప ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. సాధారణంగా అధికారులు ఆదేశాలు ఇస్తే సరిపోతుంది, కానీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ, సీతక్క స్వయంగా బాధితుడికి సహాయం చేయడాన్ని చూసిన వారంతా ఆమెపై ప్రశంసలు కురిపించారు. ఆమె చేసే ఈ చర్య మానవతా విలువలకు అద్దం పడుతోంది.

# పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు

- రూ.3.5 లక్షల కోట్ల పెట్టుబడులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపనాస్యంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీఎస్ ఐపాస్‌తో పెట్టుబడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.


## మూడ్రోజులు భారీ వర్షాలు



**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో :**
రాబోయే మూడ్రోజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజులు ఆదిలాబాద్, కొమరంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని హెచ్చరించింది. 30 నుంచి 40 కిలోమీట్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. దీంతో పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. జూన్ రెండో తేదీన రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది. మరోవైపు వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారిందని వాతావరణశాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే. బాలాసోర్‌కు 180కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన వాయుగుండం.. పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌ల మధ్య తీరం దాటనున్నదని తెలిపింది. ఈ వాయుగుండం తుపానుగా మారే అవకాశం కూడా ఉన్నదని హెచ్చరించింది.

## తిరుమల భద్రతపై ఉన్నతస్థాయి సమీక్ష

**టి మీడియా, మే 30,తిరుమల :**



దేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తిరుమలలో భద్రతను ఏ విధంగా మరింత బలోపేతం చేయాలన్న అంశం పై ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరిష్ కుమార్ గుప్తా, టీటీడీ ఈవో జె. శ్యామల రావు సమక్షంలో శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఉన్నత స్థాయి భద్రత సమావేశం జరిగింది. ఈ సమావేశం ప్రారంభంలో ముందుగా తిరుపతి ఎస్పీ మరియు టీటీడీ ఇన్ ఛార్జ్ సీవీఎస్వో హర్షవర్ధన్ రాజు భద్రతా అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తిరుమలకు ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. ఏపీఎస్పీ, డీఏఆర్, ఎస్పీఎఫ్, హోంగార్డు, సివిల్ పోలీసు, టీటీడీ సెక్యూరిటీతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్ ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. వివిధ సెక్యూరిటీ ఏజెన్సీలకు స్థిరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలని సూచించారు. అలిపిరి వద్ద బహుళ స్థాయి వాహన తనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలసి సెన్సార్ ప్లే సిస్టమ్, ఆధునిక భద్రతా పరికరాలు, సైబర్ భద్రత వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా ఆయన చర్చించారు. అనంతరం టీటీడీ ఈవో జె.శ్యామల రావు మాట్లాడుతూ, భద్రతపై అనుబంధ ఏజెన్సీలతో ఒక సమన్వయ వ్యవస్థ అవసరమని అభిప్రాయ పడ్డారు. తిరుమలలో సైబర్ భద్రతా వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని పేర్కొన్నారు. విస్తృతస్థాయిలో తిరుమల భద్రతా సమీక్ష నిర్వహించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ సుధాకర్ రెడ్డి, అడిషనల్ డీజీ ఇంటలిజెన్స్ మహేష్ చంద్ర లడ్డా, అనంతపురం రేంజ్ డీఐజీ డా.శేముషి, ఐఎస్ డబ్ల్యూ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, డీఎఫ్ఓ వివేక్ ఆనంద్, అలాగే వివిధ భద్రతా బలగాల అధికారులు పాల్గొన్నారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, టీటీడీ నిఘా, భద్రత అధికారులు, వివిధ విభాగాల టీటీడీ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జూరాలకు కొనసాగుతున్న వరద ఉధృతి

**- 5 గేట్లు ఎత్తి నీరు దిగువకు విడుదల**



**టీ మీడియా, మే 30, జోగులాంబ గద్వాల :**జిల్లా జూరాల జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 60వేల క్యూసెక్కులు ప్రాజెక్టుకు వచ్చి చేరుతుండగా 5 గేట్లు ఎత్తి 38,824 క్యూసెక్కులు నీటిని శ్రీశైలానికి విడుదల చేశారు. జూరాల ప్రాజెక్టుపూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉంది. జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 317.470 మీటర్లు. పూర్తి నీటినిల్వ 9.65 టీఎంసీలు. జూరాల జలాశయంలో ప్రస్తుత నీటినిల్వ 7.627 టీఎంసీలు. నెట్టెంపాడు లిఫ్ట్? ఇరిగేషన్ కింద 15 వేల క్యూసెక్కులు విడుదలు చేశారు.

**కుడికాలువ ద్వారా 150 క్యూసెక్కుల విడుదల**

జూరాల కుడి కాలువ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి విడుదల చేశారు. కుడి కాలువ గేట్లకు పూజలు చేసిన అనంతరం నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి వానలు ఎక్కువగా కురవడంతో జూరాలకు వరదనీరు వచ్చి చేరిందని, దీంతో కాలువలకు నీటిని విడుదల చేసుకుంటున్నామని అన్నారు. 18 ఏళ్ల తర్వాత ఎండాకాలంలో జూరాలకు వరదనీరు రావడం చాలా సంతోషకరమని అన్నారు.

## కంటి తుడుపు
## అన్నదాతలకు మళ్లీ అన్యాయం


**ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా మద్దతు ధరలు**

లక్షల కోట్ల వ్యయప్రయాసలను నిత్యం మోస్తున్న రైతులకు అందించే రుణ సహాయాన్ని 'భారం'గా భావించటంలోనే ఈ పాలకుల మొసలి కన్నీరు బయటపడుతుంది. కేంద్ర ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న రూ.6 వేల పిఎం కిసాన్‌లో నమోదైన రైతుల సంఖ్య 9 కోట్ల 70 లక్షలు మాత్రమే! కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల లబ్ధి చేకూర్చే మోడీ ప్రభుత్వం ఈపాటి సహాయానికే గొప్పలు చెప్పుకోవడం, పెనుభారం అన్నట్టు పెడ బొబ్బలు పెట్టడం విచిత్రంగా ఉంది.

దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం కీలకమైన భూమిక వహిస్తోంది. కోట్లాది మంది రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలుదారుల అమూల్యమైన శ్రమ తగిన ప్రతిఫలం పొందకుండానే దేశంలోని అన్ని తరగతుల ప్రజలకు ఆహారంగా సమకూరుతోంది. వ్యవసాయం కార్పొరేటీకరణ చెందితే- మధ్య తరగతి ప్రజలు సైతం ఆహార ధాన్యాలను కొనుక్కోవటానికి పెద్దఎత్తున ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. భారతదేశపు లక్షలాది గ్రామాల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కార్మికులను, వారంతా ఆధారపడే వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడం దేశంలోని ప్రజలందరి కర్తవ్యం. అందుకోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులు అమలు చేయాలని రైతులూ, రైతు సంఘాలూ చాలా ఏళ్లుగా సాగిస్తున్న పోరాటంలో గొంతు కలపాలి. రైతుకు మద్దతు ఇవ్వడం అంటే దేశపు వెన్నెముకకు అండగా నిలబడడమే!

## వడ్ల లారీలకు పర్యావరణం ఫీజులు

**- ఒక్కోదానికి రూ.525 వసూలు**




**టీ మీడియా, మే 30,మంచిర్యాల:** ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ చెక్‌పోస్టుల్లో వడ్ల( ధాన్యం) లారీలకు పర్యావరణ నిర్వహణ రుసుంను వసూలు చేస్తుండటం వివాదాస్పదంగా మారుతోంది. ఈ విషయం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు నిర్వహించిన సమీక్ష సమావేశాల్లోనూ ఈ విషయం చర్చకు వచ్చింది. ఈ పరిణామాల దృష్ట్యా రుసుం తగ్గింపుపై అటవీ శాఖ ఉన్నతాధికారులు కసరత్తును ప్రారంభించారు.

**రైతులపై భారం**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన వడ్లను కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం రైస్‌మిల్లులకు తరలిస్తారు. ఆ ధాన్యం బస్తాల లారీలు పలు జిల్లాల్లోని అటవీ ప్రాంతాల్లోని రోడ్ల మీదుగా వెళుతుంటాయి. కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్? పరిధుల్లోని జిల్లాల్లో ఫారెస్ట్? డిపార్ట్?మెంట్ పర్యావరణ రుసుంను వసూలు చేస్తోంది. కాగా ప్రభుత్వ వాహనాలకు మినహాయింపు ఉంది. ధాన్యం బస్తాలు తీసుకెళ్లే ఒక్కో లారీకి రూ.525 ఫీజును వసూలు చేస్తున్నారు.

**250 లారీల నుంచి రూ. రూ.1,31,250**

మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలం తపాల్‌పూర్ (కవ్వాల్ టైగర్ రిజర్వు పరిధి)లోని అటవీ చెక్‌పోస్టులోనే దాదాపు 250 లారీల నుంచి రూ.1,31,250 రుసుము వసూలు చేశారు. దీంతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఈ భారాన్ని అన్నదాతలపై వేస్తున్నారు. దీంతో ధాన్యం లారీలకు పర్యావరణ రుసుం మినహాయింపు ఇవ్వాలంటూ జిల్లా ఫారెస్ట్? అధికారి నాగిని భానుకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లేఖ రాశారు. అటవీ శాఖ వర్గాలు మాత్రం ధాన్యం వెళ్లేది ప్రైవేటు వాహనాల్లో అని, రూల్స్? ప్రకారమే ఫీజును వసూలు చేస్తున్నట్లుగా చెబుతున్నాయి. ఈ సమస్య ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో ధాన్యం లారీలకు పర్యావరణ రుసుం తగ్గింపుపై ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. ఫీజులో పూర్తిగా మినహాయింపు ఇవ్వడం సాధ్యం కాదని ఉన్నతాధికారి ఒకరు వివరించారు.

## పాఠశాల నిర్మాణాలపై కలెక్టర్ తో సమావేశమైన ఎమ్మెల్యే



**టీ మీడియా, మే 30, వనపర్తి బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యనభ్యసించిన వనపర్తి పట్టణంలోని ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల ఉన్నతీకరణ తో పాటు ఇంటిగ్రేటెడ్ హబ్బు నిర్మాణాలకు సంబంధించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు పాఠశాలల నిర్మాణం, నిర్మాణ నమూనాలపై సమీక్షించారు, ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ తో పాటు పాఠశాల నిర్మాణాలకు సంబంధించిన టెండర్లకు త్వరలోనే కాల్ ఫర్ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈఈ రాంచంద్రన్, డీఈ. వెంకట్ రెడ్డి, ఆర్వి కన్సల్టెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.